
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

శుక్రవారం 07 ఏప్రిల్ 2023

చౌటుప్పల్‌కు వచ్చిన క్రికెటర్ ఆర్పీ సింగ్



నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

భారత క్రికెటర్ ఆర్పీ సింగ్ గురువారం చౌటుప్పల్ కి వచ్చారు. భారత క్రికెటర్లకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం భూమి కేటాయించినట్లు తెలుస్తుంది. భూమి రిజిస్ట్రేషన్ పనుల్లో భాగంగా చౌటుప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి క్రికెటర్ ఆర్పీ సింగ్ రావడంతో అభిమానులు సెల్ఫీల కోసం పోటీపడ్డారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పని చూసుకొని ఆర్పీ సింగ్ వెళ్లారు.

పీవైఎల్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 13న నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో జరిగే పీవైఎల్ జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంబటి చిరంజీవి, బీవీ. చారి కోరారు. గురువారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మామిడోసు వెంకన్న, నరసింహ, సైదులు, వంశీ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో ..
నాసిరకం బియ్యం



అన్నం వండుకునేందుకు పనికిరాని బియ్యం

మాకొద్దు అంటున్న లబ్దిదారులు

అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యంలో సైతం నాసి రకంగా ఉంటున్నాయి. రేషన్ బియ్యంమే పరమాన్నంగా భావించే నిరుపేదలకు ఈనెల రేషన్ బియ్యం నాసిరకంగా రావడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం అన్నం వండుకునేందుకు కూడా పనికిరాకుండా ఆ బియ్యం ఉన్నాయి. ఎర్ర రంగులో బియ్యం ఉండడంతోపాటు నూకలు, ముక్కువాసనగా ఉన్నాయి. రేషన్ దుకాణాలు అధికంగా ఈ బియ్యమే ఉండడం వల్ల తప్పని పరిస్థితుల్లో లబ్దిదారులు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. తీసుకున్న బియ్యం అన్నం వండుకోలేక బయట పారేయలేక ఆ బియ్యాన్ని వండుకొని ముద్దుల ముద్దులుగా చేసుకొని అతి కష్టంగా మింగి కడుపు నింపుకుంటున్నారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా రేషన్ దుకాణ దారులకు నాసిరకం సరఫరా అయినట్టు సమాచారం. ప్రధానంగా రేషన్ దుకాణంలో ఫోర్టీ ఫైడ్ బియ్యం (బలవర్ధక బియ్యం) సరఫరా చేయాల్సినప్పటికీ స్టాక్ ఉందని సాకుతో నాన్ ఫోర్టీ ఫైడ్ బియ్యం సరఫరా చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని 24వ నెంబర్ రేషన్ దుకాణంలో బియ్యం తీసుకున్న లబ్దిదారుడు నాసిరకం బియ్యాన్ని గుర్తించి బియ్యం బస్తాతో గురువారం ఆర్డీవో కార్యాలయానికి వచ్చి నేరుగా రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

నల్గొండ జిల్లాలో 991 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మనిషికి ఆరు కిలోల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఈనెల జిల్లా వ్యాప్తంగా 5 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అలాట్ చేశారు. జిల్లాలో అన్ని దుకాణాల్లో ఇటీవల కాలం నుంచి బియ్యం సరఫరా ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో బియ్యం నిల్వలు ఉన్నాయని నాన్ ఫోర్టు ఫైడ్ బియ్యాన్ని అందించారు. చాలా దుకాణాల్లో నాసిరకం బియ్యం సరఫరా అయినట్టు సమాచారం. కాగా గోదాములలో పరిశుభ్రత పాటించకపోవడం, పాత గోనె సంచులలో బియ్యం నింపి సరఫరా చేయడం వల్ల ఆభయంలో రాళ్లు, దుమ్ము, దూళి, ఇతర వ్యర్థాలు వస్తున్నాయి. పైగా గోనే సంచులకు రంధ్రాలు ఎక్కువగా ఉండటం వల్ల ఎగుమతి, దిగుమతి చేసే సమయంలో బియ్యం నేలపాలవుతున్నాయి. దీంతో ప్రతి రేషన్ దుకాణంలోనూ ఐదు నుంచి పదిక్వింటాల బియ్యం తరుగు వస్తుంది. ఆ తరుగు భారం రేషన్ డీలర్ పై పడుతుంది.

బియ్యం ఎలా వండుకుని తినాలి
విజయ్ కుమార్ లబ్దిదారుడు



పట్టణంలోని 24 వ రేషన్ దుకాణంలో గురువారం రేషన్ బియ్యం తీసుకున్నాను. తీసుకున్న బియ్యం మొత్తం ఎర్రగా నూకలుగా ముక్క వాసనగా ఉన్నాయి. ఇవేమి బియ్యం... మాకొద్దు అని డీలర్ ను ప్రశ్నిస్తే బియ్యం మొత్తం ఆ విధంగానే వచ్చాయని బదిలిచ్చాడు. ఆ బియ్యం వండుకుంటే ముద్దముద్దగా మారింది. ముక్క వాసనతో ఉన్న బియ్యాన్ని వండుకొని తినలేకపోతున్నా. పేదలకు ఇస్తున్న బియ్యం నాణ్యత ఉండే విధంగా చూడాలి.

వచ్చే నెల నుంచి అలా జరగకుండా చూస్తాం
నాగేశ్వరరావు సివిల్ సప్లై డీఎం

సూర్యాపేటలో మిగులు బియ్యం ఉండడం వల్ల ఉన్నతాధికారుల ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకున్నాం. బియ్యంలో నాసిరకం ఉన్నట్లు ఫిర్యాదులు అందాయి. నాన్ ఫోర్టీ ఫైడ్ బియ్యం ఉండడం వల్ల నాసిరకంగా ఉంది. వచ్చే నెల నుండి ఫోర్టీ ఫైడ్ బియ్యం సరఫరా చేస్తాం. ఎవరికైనా నాసిరకం బియ్యం వస్తే రీప్లేస్‌మెంట్ చేసుకునేందుకు అవకాశం ఉంది. మిర్యాలగూడ లోని గోదాం ఇన్‌చార్జికి చెప్పి బియ్యం మార్చుకోండి.



బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

- ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పేపర్ లీకేజీ విషయంలో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. గురువారం చిట్యాలలో స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బండి సంజయ్ సెల్ ఫోన్ పోలీసులకు దొరికితే అనేక విషయాలు బయటకు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రాజకీయంగా లబ్ది పొందాలని మతోన్మాదాన్ని రెచ్చగొట్టడంతో పాటు దేవుడి పేరుతో, మతం పేరుతో, పండుగల పేరుతో ప్రజలందరి మధ్య చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. పెరిగిన ధరలతో పాటు, నిరుద్యోగం, కార్మికుల హక్కులు, మహిళలకు స్వేచ్ఛ వంటి అన్ని వర్గాల ప్రజల సమస్యలు బీజేపీ నాయకులకు అక్కర్లేదని, తక్కువ సమయంలో కోట్ల రూపాయలు సంపాదించిన అధానీ గురించి ఒక్క మాట మాత్రం మాట్లాడకపోవటంతో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ, నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా యువతీయువకులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు అందరూ రాబోయే రోజుల్లో పోరాటాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.



చాంపులాల్ ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ కలగాలి

- చాంపులాల్ జాతరను ప్రారంభించిన మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ -చివ్వెంల

బీఆర్ఎస్ పాలనలోనే గిరిజన లంబాడాలకు తగిన న్యాయం చేకూరిందని సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బడితండా, గుడితండాలో గిరిజనుల ఆరాధ్య దైవం చాంపులాల్ జాతరను మంత్రి డ్రమ్స్ వాయించి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ చాంపూలాల్ ఆశీస్సులు ప్రతీ ఒక్కరికీ కలగాలని ఆకాంక్షించారు. గతంలో ఏ ప్రభుత్వ పాలకులు చేయలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గిరిజనుల పిల్లలకు ఉన్నత విద్యా ప్రమాణాలు అందే విధంగా ప్రభుత్వం చేయూతను అందించినట్లు చెప్పారు. గిరిజన లంబాడల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. 2014 కు ముందు పాలించిన పాలకుల పాలనలో గిరిజన లంబాడీల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆలోచించిన వారే లేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం నాలుగేళ్ళ పాలనలో మారుమూల కుగ్రామాలలో మగ్గుతున్న గిరిజనుల సంక్షేమానికి ఎన్నో నూతన పథకాలు రూపొందించి ఆదుకుందని పేర్కొన్నారు. అదేవిదంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొప్పుల వేనారెడ్డి, తెలంగాణ జన సమితి నియోజకవర్గం ఇన్‌చార్జి ధర్మార్జున్ రెడ్డి, చాంపులాల్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు . ఈ కార్యక్రమం లో ఎంపిపి కుమారి బాబు నాయక్ , వైస్ ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, రౌతు నర్సింహరావు , గుర్రం సత్య నారాయణ రెడ్డి, సర్పంచులు కవిత అనిల్ నాయక్, వీరన్ననాయక్,చాంప్ల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధారావత్ వీరన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ వీరన్నసమీర్, నర్సిరెడ్డి, సుమన్,మహేష్, ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి సన్నద్ధం కావాలి

- కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీకి త్వరలో శ్రీకారం చుట్టనున్నందున జిల్లాలో గుర్తించిన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అధికారులు పూర్తి ఏర్పాట్లతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఎంపీడీవోలు, తహశీల్దారులు, వెటర్నరీ డాక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి రెండో విడత గొర్రెల పంపిణీ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో మొదటి విడత 28,336 మందికి గొర్రెల పంపిణీ చేసినట్లు రెండో విడతలో గుర్తించిన 37,078 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు లబ్ధిదారుల సంబంధించి వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ వెరిఫికేషన్‌లో ఎంతమంది సభ్యులు చనిపోయారు..ఎంతమంది బ్రతికున్నారు, చనిపోయిన వారి నామిని వివరాలు వెరిఫికేషన్ చేయాలని చెప్పారు. అదేవిధంగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్, వివరాలు సేకరించి ఈ లాప్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. లబ్ధిదారుల కాంట్రిబ్యూషన్ కింద 4,800 మంది డీడీలు కట్టారని, మిగతా లబ్ధిదారులు మండల వారీగా రూ.43,750 డీడీలు చెల్లించాలని అన్నారు. గొర్రెల ఇతర రాష్ట్రాల నుండి రవాణాకు రవాణా టెండర్ పిలిచినట్లు, టెండర్ ఖరారు చేయనున్నట్లు తెలిపారు. సోమవారం ప్రొక్యూర్ మెంట్ జిల్లా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పశు సంవర్ధకశాఖ జేడీ డాక్టర్ యాదగిరి, ఏడీ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

- పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎవరికి అనుమతి లేదు
- విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి
- ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట



పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.పదవ తరగతి పరీక్షల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఆయన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి మాట్లాడారు. పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్లను అనుమతించరాదని, ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండొద్దన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర భద్రత ఏర్పాట్లను సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూన్నారని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి మంచి ర్యాంక్ సాధించాలని, నైతికంగా ఎదగాలని కోరారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,ఎస్ఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.



ఐక్య పోరాటాల వారధిగా సీఐటీయూ

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
- ఘనంగా బీటీ రణధీవే వర్ధంతి
- 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఐక్య పోరాటాల వారిదిగా సీఐటీయూ కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణధీవే 33వ వర్థంతి సందర్భంగా సీఐటీయూ నల్లగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. మతం పేరుతో దేశభక్తి ముసుగులో ప్రజలు, కార్మికులలో చిచ్చు పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రయివేట్ పరం చేయడం ద్వారా దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం గండి కొడుతుందని ఆరోపించారు. నూతన విద్యా విధానం పేరుతో మనువాద సిద్ధాంతాన్ని విద్యా విధానంలోకి చొప్పించి అణగారిన పేదలకు ఉన్నత విద్యను దూరం చేయడానికి చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెలలో మహనీయుల జయంతి, వర్ధంతిల సందర్భంగా 6 నుండి 14 వరకు సామాజిక న్యాయవారోత్సవాలు నిర్వహించాలని సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపు మేరకు 10వ తేదీ వరకు సామాజిక సమస్యలపై సర్వేలు అధ్యయనాలు చేయాలని, 11న సామాజిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి 13న వాక్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో పాదయాత్రలు నిర్వహించి జిల్లా కలెక్టర్లకు ఆర్డీవోలకు ప్రతిపత్రాలు ఇవ్వాలని కోరారు. 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతులను కార్మిక వాడలలో, యూనియన్ కార్యాలయం దగ్గర ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశమ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, బొల్లు రవీందర్, నరసింహ, యాదగిరిరెడ్డి, రామచంద్రం, కృష్ణయ్య, మాధవరెడ్డి, నరసింహ, పరమేష్, రమేష్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ -నూతనకల్

నేడు మండల కేంద్రంలో నిర్వహించే మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ కుట్ర

- బీజేపీ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు

నవతెలంగాణ- తిరుమలగిరి

సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేపర్ లీకేజీలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మానసిక సంఘర్షణకు ఎవరు బాధ్యత వహించాలి.. పేపర్ లీకేజీకి కారకుడైన బండి సంజయ్ ను ఆ పార్టీ అధిష్టానం వెంటనే సస్పెండ్ చేయాలి, అన్ని ప్రశ్న పత్రాల లీకేజీకి బీజేపీ నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. లీకులను ప్రోత్సహించే నాయకులను అన్ని పరీక్షలు అయ్యేంతవరకు జైల్లోనే పెట్టాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకు సీబీఐ, ఈడీల విచారణ పేరుతో నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని, తాటాకు చప్పుల్లకు ఇక్కడ ఎవరు భయపడేవారు లేరని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎలాగైన భయపడుటలేరని, కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే మార్గాన్ని బీజేపీ నాయకులు ఎంచుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, తాటికొండ సీతయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు తిరుమణి యాదగిరి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, దూపటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక మహిళా న్యాయస్థానం నాల్గవ అదనపు జిల్లాకోర్టు పీపీగా వెంకట్‌రమణారెడ్డి

నవతెలంగాణ -నల్లగొండకలెక్టరేట్



నల్లగొండ జిల్లా కోర్టు నందు ప్రత్యేక మహిళా న్యాయస్థానం, నాల్గవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు గంగాడి వెంకటరమణారెడ్డి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి 1995లో న్యాయవాదిగా ఎన్రోల్ అయ్యారు.1996 నుంచి 25ఏండ్లుగా నల్లగొండ జిల్లా కోర్టు నందు న్యాయవాదిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రమణారెడ్డిని బార్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి రఘుపతి, జనిగల రవికుమార్, న్యాయవాదులు తుమ్మల చంద్రశేఖర్‌రెడ్డి, గోలి అమరేందర్‌రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, బొబ్బల స్వామినాథ్ అభినందించారు.



ఘనంగా ప్రగతి స్కూల్ యాన్యువల్‌డే

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం ప్రగతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాన్యువల్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, ఆట పాటలతో సందడితో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గౌలికర్ అరుణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదు

నవ తెంగాణ- నూతనకల్

బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ స్వార్థం కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టి వారి భవిష్యత్తుకు ఆటంకం కలిగించడం సరికాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ. విద్యార్థుల జీవితాలతో రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పేపర్ లీకేజ్ కి సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. స్వరాష్ట్ర ఏర్పడినప్పటి నుండి పదవ తరగతి , గ్రూప్ -1 వరకు పేపర్ లీకేజీ అవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్ ,ముగుల్ల వెంకన్న, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, కేశవాచారి, లింగారెడ్డి,భాను, మహేష్, కిరణ్, కళ్యాణ్, మహేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పదవ తరగతి పరీక్షలు మండల వ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో గురువారం ప్రశాంతంగా జరిగాయి. 751 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 749 విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్కట్ పల్లి 200 మంది విద్యార్థులు ఎస్పీఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 230 మంది విద్యార్థులకుగాను 228 మంది, విద్యార్థులు హాజరయ్యారు శ్రీ చైతన్య నార్కట్‌పల్లిలో 139, అమ్మనబోలు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వెల్లంల లో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాలను స్థానిక తహసిల్దార్ పులి సైదులు గౌడ్, ఎస్సై బోడిగా రామకృష్ణగౌడ్, ఎంపీడీవో యాదగిరిగౌడ్‌లు కలిసి పరిశీలించారు. వీరి వెంట గిర్దావర్ వరుణ్ ఉన్నారు.

కొత్త పనుల అంచనాలు తయారు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామాలలో కొత్త పనులు గుర్తించి అంచనాలు తయారు చేసుకోవాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో కమ్యూనిటి ఫిష్ పాన్ సైట్ గుర్తించి అంచనాలు తయారు చేసుకొని పనులు ప్రారంభించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి రోజు 150 కూలీలతో పని చేయించాలన్నారు. ప్రతి వర్క్ సైట్‌కి ఎన్ఎంఎంఎస్ హాజరు 100శాతం క్యప్చర్ చేయించాలని, ఉపాధి హామీలో జరిగే పనులకు కొలతల ప్రకారం పని చేయించి యావరేజ్ 272 వచ్చేలా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో టీ.వీరారెడ్డి, ఇంచార్జ్ ఏపీఓ కళావతి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలి

- కంటి వెలుగు సౌకర్యాల పట్ల అ సంతృప్తి
- నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద జన సంచారం చూసి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పోలీస్ కానిస్టేబుల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్పీఆర్ ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద జన సంచారం లేకుండా పరీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

కంటి వెలుగు సౌకర్యాల పట్ల అ సంతృప్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు



కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు శిబిరంలో ఉండాల్సిన కనీసం సౌకర్యాలు లేకపోవడంతోఆ సంతృప్తిని వ్యక్తం చేస్తూ డీఎంహెచ్ఓ కొండలరావుకు శిబిరం తనిఖీ చేసి సౌకర్యాలు మెరుగుపరచాలని ఫోన్లో ఆదేశించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు.

నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

రానున్న వర్షాకాలంలో హరితహారం ద్వారా మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కల పెంపకం నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. చౌడంపల్లి గ్రామ నర్సరీ తనిఖీ చేశారు. నర్సరీలో మొక్కలు ఎక్కువగా పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం వరకు మొక్కలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. నర్సరీలో నిర్వహణపై అశ్రద్ధగా ఉన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీలో వచ్చే సీజన్ హరితహారానికి సరిపోను మొక్కలను పెంచాలని, నేమ్ బోర్డులు పెట్టించాలని ఆదేశించారు. అనంతరం బ్రాహ్మణ వెల్లంల బృహత్ పల్లె ప్రకృతి వనంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులుగౌడ్, ఎంపీడీవో యాదగిరిగౌడ్, ఆర్ఐ వరుణ్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- కొనుగోలుపై తక్షణమే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



యాసంగిలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగుచేసిన వరి ధాన్యం కటింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయకట్టు ప్రాంతంలో కూడా వరి కోతలు ప్రారంభించినా ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని, యాసంగిలో అకాల వర్షాలతో ఇప్పటికే కొంత పంట నష్టం జరిగిందన్నారు. కొద్దిగా మిగిలిన పంట కటింగ్ చేసిన ధాన్యాన్ని నిలువ చేయడానికి రైతుల వద్ద గోదాములు లేవని, ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మద్దతు ధరకు కొనుగోలు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంత పంట సేద్యం చేశారో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, నిర్ణయించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

‘అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి’

నవతెలంగాణ-చండూరు



అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, అవిసెట్టి శంకరయ్య అన్నారు. గురువారం గట్టుపల మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2004 సంవత్సరంలోఆనాటి ప్రభుత్వం గోపాల కృష్ణ గొర్రెల, మేకల పెంపక దారుల సహకార సంఘానికి అప్పుడు ఐదు ఎకరాల భూమి ఇచ్చిందన్నారు. ఆ భూమిని అప్పుడు అమ్మిన వారు, వారి పేరు మీద 20 గుంటల భూమిని అక్రమంగ తన కుమారుడి పేరుపై ఆ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వెంటనే రద్దు చేయాలని కోరారు. సర్వేనెంబర్ 234/అ /2 ఖాతా నెంబర్60451 దాసరి వెంకటయ్య, దాసరి యాదయ్య వీరిద్దరి తండ్రి పేరు రాములు అని, ఆనాడు ప్రభుత్వం వీరిద్దరి వద్దభూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత నాలుగు ఎకరాల 20 గుంటల భూమి సూచిస్తుందని, దాసర వెంకటయ్య కుమారుడు దాసరి శ్రీకాంత్ పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఆ రిజిస్టర్ వెంటనే రద్దు చేయాలని గట్టుప్పల తహసీల్దార్‌ను కోరగా, వారు వెంటనే స్పందించి, ఆ భూమిని పట్టా కాకుండా సొసైటీకి దక్కేలా ప్రయత్నం చేస్తానని తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, అంతపేట సొసైటీ అధ్యక్షులు దాసరి రమేష్, సురిగి రాఘవేందర్, యాదయ్య, సైదులు, శివయ్య,, బిక్షమయ్య, లక్ష్మయ్య, దోమల అంజయ్య దండిగా సోమయ్య, మల్లయ్య, సురిగి బిక్షమయ్య, నల్లవెల్లి చంద్రయ్య, నల్లవెల్లి ముత్యాలు, మల్లేష్, లింగస్వామి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రణధీవే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



మర్రిగూడ

నవతెలంగాణ-మర్రిగూడ

సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్న పాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం రణదీవే 33వ వర్ధంతి సందర్భంగా చలో ఢిల్లీలో భాగంగా తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి, వర్ధంతి సందర్భంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయవారోత్సవాలు ఉంటాయని తెలిపారు. మతం పేరుతో దేశభక్తి ముసుగులో బీజేపీ ప్రభుత్వం మత కల్లోలాలు సృష్టించే విధంగా కుట్ర పండుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు రద్దు చేసే విధంగా బీజేపీ ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని కోరారు. ఈనెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కార్మికులంతా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ అఖిల భారత పిలుపు మేరకు ఈ నెల 10 నుండి 14 వరకు సామాజిక సమస్యలపై



మిర్యాలగూడ

వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పులయాదయ్య, ఊరి పక్కవెంకటయ్య, సునీత, మంజుల, ముత్తమ్మ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దామరచర్ల

మిర్యాలగూడ : ఐక్య పోరాటాల వారిధిగా సీఐటీయూ కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతుందని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. గురువారం కార్మిక ఉద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ.రణదీవే 33వ వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, భవాండ్ల పాండు, రవినాయక్, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, లింగమయ్య, పగిడోజు రామ్మూర్తి, పల్లా బిక్షం, కోడిరెక్క మల్లయ్య, సోమయ్య, కందుకూరి రమేష్, జగన్‌నాయక్, ఏసు, రామారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : సీఐటీయూ వ్యవస్థాపకులలో ఒకరైన బీటీ రణధీవే వర్ధంతి వేడుకలను దామరచర్ల మండల కేంద్రంలో



కేతపల్లి

సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్, మార్కెట్ అమాలి సంఘం అధ్యక్షులు కార్యదర్శులు పర్వతాలు రాం మల్లయ్య, పగిడి వెంకటేశ్వర్లు, జీడయ, సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

కేతపల్లి : సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే వర్ధంతి సందర్భంగా గురువారం సీఐటీయూ కేతేపల్లి మండల కమిటీ కన్వీనర్ ఆది మల్ల సుధీర్, కార్మికులు ఆయనకు జోహార్లు అర్పించారు. రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సైదులు, బిక్షం, బద్రయ్య, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిసరలో వాతావరణం రైతులతో దోబూచులాడుతుందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి కాపాడుకున్న పంట ఎక్కడ దెబ్బతింటాయోనని కలవర పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న పరిస్థితి దుర్మార్గమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఐకేపీ, కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రంగారెడ్డి, మర్రి వెంకటయ్య, నాయకులు యానాల కృష్ణారెడ్డి, లక్ష్మి నర్సు, లక్ష్మి, స్వరూప, శ్రీనివాస్, పుష్ప రాములు, యాదయ్య పాల్గొన్నారు.

28న పూలే, అంబేద్కర్ జాతర

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 28న పూలే, అంబేద్కర్ జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య భవనంలో గురువారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం కోడిరెక్క మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్ముల జయంతుల సందర్భంగా ఈనెల 10 నుండి 14 వరకు నియోజకవర్గస్థాయిలో పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర, భారత రాజ్యాంగ రక్షణ యాత్ర పేరిట గ్రామాల్లో పర్యటనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మహనీయులను స్మరించుకుంటూ ఏప్రిల్ మాసమంతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్త ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న మనుధర్మ శాస్త్రాన్ని ఆధునిక భారత రాజ్యాంగం అని చెప్పడం దుర్మార్గమైన విషయమన్నారు.



ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కర్తవ్యాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఏప్రిల్ 28న నల్లగొండ అంబేద్కర్ కల్చరల్ అడిటోరియంలో జరిగే పూలే అంబేద్కర్ జాతరకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా నగేష్, జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొట్టు శివకుమార్, బొల్లు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు పాపారావు, చిలుముల రామస్వామి, దండు రవి, అంజి తదితరులు పాల్గొన్నారు.

బండిసంజయ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసినందుకు కుట్ర పన్నిన పేపర్ లీకేజ్ ప్రధాన సూత్రధారి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ నీచమైన రాజకీయాలు చేస్తోంది..రాష్ట్రంలో బండి సంజయ్ అతని చెంచాగల్లతో చిల్లమల్లర వేషాలు వేస్తూన్నారని పేర్కొన్నారు. పేపర్ లీక్ చేసిన ప్రశాంత్ అనే వ్యక్తి బీజేపీ క్రియాశీల కార్యకర్త. కుట్రలు, కుతంత్రాలు పన్నడంలో బీజేపీ నాయకులు సిద్ధహస్తులన్నారు. విద్యార్థుల జీవితాలతో బిజెపి నాయకులు చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్ష పత్రాలు బయటికి తీసుకొచ్చే వ్యవహారం అంతా బండి సంజయ్ డైరెక్షన్‌లోనే జరిగిందని స్పష్టమవుతోందన్నారు. ఈ పేపర్ లీకేజీలతో బీజేపీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన రేపుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. సిగ్గులేకుండా తప్పు చేసిన వ్యక్తుల కోసం బిజెపి నాయకులు ధర్నాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. బీజేపీ నాయకులకు తెలంగాణ రాష్ట్రం నుండి తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. చట్ట ప్రకారమే బండి సంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తప్పు చేయనపుడు బండి సంజయ్ పోలీసులకు ఫోన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దమ్ముంటే బండి సంజయ్ ఫోన్ ఇవ్వాలి, ఆయన ఫోన్ ద్వారా అన్నీ విషయాలన్నీ బయటికి వస్తాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆది మల్లయ్య, కట్టంగూర్ జెడ్పీటీసీ బలరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్‌రెడ్డి, కొండూరు శంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే.. మహాభాగ్యం

- ఆరోగ్య తెలంగాణనే లక్ష్యంగా హెల్త్ క్యాంపులు
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలడని ఆరోగ్యాన్ని మించింది మరొకటి లేదని, ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని మహా భాగ్యంగా భావించాలని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహిళా జర్నలిస్టులకు గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఆరోగ్య తెలంగాణనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, వారికోసం రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తోందని, కంటి వెలుగు కార్యక్రమం, మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని మహిళా జర్నలిస్టుల కోసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో గల అక్రిడిటేటెడ్ మహిళా జర్నలిస్టులతో పాటు, పత్రికా, న్యూస్ ఛానెళ్లలో పనిచేస్తూ ఆర్గనైజేషన్ గుర్తింపు కార్డులు ఉన్న మహిళా జర్నలిస్టులకు కూడా నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ లో వివిధ పరీక్షలు నిర్వహించారు. ఈ మాస్టర్ హెల్త్ చెకప్‌లో రక్త పరీక్ష , బ్లడ్ షుగర్, డయాబెటిక్ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, కాల్షియం, మూత్ర పరీక్షలు, క్రియా టిన్, ఎల్ఎఫ్‌టీ, ఆర్ఎఫ్‌టీ, ఈసీజీ, ఎక్స్-రే, అల్ట్రాసోనోగ్రఫీ, మామోగ్రామ్, పాప్ స్మెర్ వంటి రోగనిర్ధారణ పరీక్షలతో పాటు, స్క్రీనింగ్ పరీక్షలు, మెడికల్ ఆఫీసర్ ఎగ్జామినేషన్, ఐ స్క్రీనింగ్, గైనకాలజీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిమల్ కొండలరావు, డిప్యూటీ డీఎంహెచ్వో వేణుగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్, డీపీఆర్ఓ శ్రీనివాస్, మహిళ జర్నలిస్టులు ఎం.వరుణ, పీ. పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కోల్పోయిన చేనేత కార్మికునిని ఆదుకోవాలి

- రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్

నవతెలంగాణ-చండూర్



చండూరు పట్టణ కేంద్రంలో సోమవారం కురిసిన ఈదురుగాలులకు రేకులు లేచి మగ్గాలు, నూలు నష్టపోయిన అంగడిపేట రాజీవ్ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు తిరందాసు వెంకటేశం కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆరు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. గురువారం తిరందాసు వెంకటేశం కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. అనంతరం చండూరు తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ఈదురు గాలుల భారీ వర్షం వలన వెంకటేశం ఇల్లు పైకప్పు రేకులు లేచిపోవడంతో మగ్గం మగ్గంపై ఉన్న పట్టు దారాలు ఇతర సామాన్లు సుమారు 6 లక్షల రూపాయలు నష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వర్క్ షెడ్డు, ఇల్లు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని, నష్టపోయిన నూలు, రంగులు, రసాయనాలు మగ్గం కొనుగోలు చేసుకోవడానికి తక్షణ సహాయంగా ఆరు లక్షల రూపాయల నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాసులు, నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్లా నరసింహ,జిల్లా నాయకులుకర్నాటి వెంకటేశం,చెరుపెల్లి కృష్ణయ్య, తిరందాసు చంద్రశేఖర్, మార్కండేయతదితరులు పాల్గొన్నారు.



పోడు భూముల విచారణ పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో జరుగుతున్న పోడు భూముల విచారణ త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశించారు. గురువారం స్థానిక ఇన్‌చార్జి ఆర్డీఓ జయచంద్రరెడ్డితో కలిసి రెవెన్యూ అటవీశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజవర్గంలో మొత్తం 30 గ్రామాలలో పోడు భూములపై విచారణ జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 15 గ్రామాలలో విచారణ పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన గ్రామాలలో కూడా వెంటనే విచారణ పూర్తి చేయాలని సూచించారు. పోడు భూములపై వచ్చిన దరఖాస్తులను పూనం పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం విచారణ త్వరితగతిన పూర్తిచేసి నివేదిక పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పరిపాలనాధికారి రాధా తాసిల్దార్‌లు అనిల్ కుమార్, గణేష్, డివిజనల్ సర్వేయర్ బాలాజీ నాయక్, అటవీ శాఖ అధికారులు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రాంబాబు మృతికి సంతాపం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ఈదులగూడకు చెందిన బిల్డింగ్ పెయింటింగ్ కార్మికుడు మేక రాంబాబు (25) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం.నాయుడు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. అనంతరం భరత్‌నగర్ కాలనీకి చెందిన పెయింటింగ్ కార్మికులు రూ.17 వేల విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, బుజ్జి బాబు, ఉపాధ్యక్షులు వలపట్ల సురేందర్, గౌస్, ప్రసాద్, బాషా, శివ, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా సుదర్శన సహిత లక్ష్మీ నరసింహా హోమం

నవతెలంగాణ- చివ్వేంల



మండల పరిధిలోని ఉండ్రుగొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చైత్రమాస పౌర్ణమి సందర్భంగా శ్రీసుదర్శన సహిత లక్ష్మీనరసింహహోమం,శ్రీమాన్ శ్రవణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల పరిధిలోని గాజులగూడెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం రైతు సేవా సహకార సంఘం సీఈవో వందనపు వెంకటేశ్వర్లు తన భార్య వందనపు పద్మ జ్ఞాపకార్థం రూ.15,116లు విరాళంగా గురువారం ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు గాజుల యాదగిరి మాట్లాడుతూ గుడి నిర్మాణం కోసం అడగగానే విరాళం అందజేసిన వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణాన్ని అభివృద్ధిలోఉంచండి

- కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తాను
- మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంట్రాక్టర్లు కలిసి కట్టుగా వుండి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధిలో పదంలో ముందు ఉంచాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.ఇటివలే మున్సిపల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనా సయ్యద్ జలీల్ పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్టర్లు గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు.అధ్యక్షులు గా ఎన్నికైనా జలీల్ పాషా ను మంత్రి ఈ సందర్భంగా శాలువా కప్పి బొకే అందజేసి అభినందించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పదంలో ముందు ఉంచడానికి కాంట్రాక్టర్ ల పాత్ర కీలక మైనదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు అందరూ ఐక్యతగా ఉండి నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. అనంతరం కాంట్రాక్టర్లు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చెస్తానని హామీ ఇచ్చినట్టు అధ్యక్షులు జలీల్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు యూసఫ్ ఖాన్, బాబూజీ రావు ,శ్రీనివాస్ రెడ్డి ,మోత్కూరి సందీప్ ,ఆరిఫ్ ,కృష్ణయ్య ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతి



నవ తెలంగాణ-తిరుమలగిరి

మండల జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గురువారం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికలలో పనిచేస్తున్న తమకు సొంత ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి పత్రిక విలేకరులకు సత్వరమే వారి డిమాండ్లను వారి పరిష్కారాలను తీర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక విలేకరులు గంగాధర్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, శ్రీను, సుధీర్, లక్ష్మయ్య, రాము, వీరస్వామి, భాస్కర్, అభి, సుధాకర్, బాలు, రాజు, గంగాధర్, కొమ్ము ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ 10వ వార్డులో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని పరిశీలించి ఆమె మాట్లాడారు. పురపాలక సంఘ వ్యాప్తంగా గుత్తేదారులు చేట్టిన పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కోమరబండ లో 18 లక్షలతో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ బ్రిడ్జి వలన గ్రామ ప్రజల వ్యవసాయ మార్గానికి ఇబ్బందులు కలుగకుండా ప్రమాదాలకు గురికాకుండా ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఈ పిచ్చయ్య, ఏ ఈ అంజలి, మామిడి రామారావు, వార్డ్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్



ఆయకట్టులో యాసంగి సీజన్ వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సంధ్బంగా వారు మాట్లడుతూ అన్ని గ్రామాలలో రైతులు పండించిన ధాన్యాన్నికొనుగోలు చేసేందుకు గ్రామ స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు రైతులకు వెంటనే నగదు చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో తేమ శాతం సక్రమంగా చూసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నాగారపు పాండు, పులిచింతల వెంకటరెడ్డి, పోసన బోయిన హుస్సేన్, రేపాకుల మురళి, పాశం వెంకట నారాయణ, శీలం సైదులు, పాశం వీరబాబు, జె. వెంకటేశ్వర్లు, తురక వీరయ్య, దుగ్గి సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కన్వీనర్‌గా శ్రీకాంత్

నవ తెలంగాణ-తిరుమలగిరి



మండలం పరిధిలోని తొండ గ్రామంలో పోరెల్ల దాసు ఇంటిలో గురువారం సీపీఐ మండల కమిటీ సమావేశం ఎండి ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఆ పార్టీ మండల మాజీ కార్యదర్శి వాసిరెడ్డి సోమిరెడ్డి కి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా తిప్పిరాల శ్రీకాంత్ ను ,10 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరిగె అంజయ్య, శీను, కనుక అశోక్, ఎల్లంల సైదులు ,ఎల్లంల కొమురయ్య,వెంకన్న, బోండ్లవెంకన్న, నాగుల గాని మల్లయ్య, కే కొమురయ్య, అమృతారెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను, మండల పరిధిలోని దుపహడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, లింగాల గ్రామంలో మన ఊరు మన బడి పనులను, నర్సరీని గురువారం మండల ప్రత్యేక అధికారి రాంపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల హాజరు శాతం, వారి రక్షణకు తీసుకుంటున్న చర్యలు, ఆహార నియమాలు అడిగి తెలుసుకున్నారు. వంటకాలను పరిశీలించి ఫోర్టి ఫైడ్ బియ్యాన్ని ఎక్కవగా కడుగకుడదని ఎక్కువగా కడిగితే అందులోని పోషక విలువలు కోల్పోతుందని అన్నారు. ఈ సందర్భంగా పనులన్నీ పారదర్శకంగా జరుగుతున్నవో లేవో పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం నేడు జరగనున్న గొర్రెల పంపకంపై మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, అంగన్‌వాడీ లీలమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత స్వయం శక్తితో వ్యాపారవేత్తలుగా ఎదగాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీనరసింహ డ్రై ఫ్రూట్స్ సెంటర్‌ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కౌన్సిలర్స్ పెండెం వెంకటేశ్వర్లు, గుండెపనేని నాగేశ్వరరావు, తిపిరిశెట్టి రాజు, కమదనుచందర్ రావు, కందుల కోటేశ్వర రావు, కందుల చంద్ర శేకర్, వొరుగంటి పాండు, వనపర్తి రామయ్య, వనపర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణంలోని గ్రంథాలయానికి ప్రజా కళాకారుడు బాదే నరసయ్య తన వద్ద ఉన్న సాహిత్యాలకు సంబంధించిన పుస్తకాలను గురువారం గ్రంథాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలోనూ అంతర్జాతీయంగానూ వస్తున్న పర్యావరణ మార్పుల వల్ల మానవాళి మనగడకు ముఖ్యమైన ఓజోన్ పొర బలహీన పడిపోతుందని దీనివల్ల భూమిపై ఉష్ణోగ్రతలు పెరిగి అతివృష్టి అనావృష్టి వలన జంతు జీవరాసులకే కాకుండా మానవమనగడకే ముప్పు వాటిల్లే పరిస్థితులు దాపురించాయన్నారు. పర్యావరణానికి ఎటువంటి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా భూమిపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఉపాధ్యాయుడు, రచయిత రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీటీ రణధీవే వర్ధంతి

కోదాడరూరల్: పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో కార్మిక ఉద్యమ నేత సీఐటీయూ వ్యవస్థాపకులు బీటీ రణధీవే వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగడుపుల ముత్యాలు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. బీటీ రణధీవే కార్మికుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడంలో వారు అగ్ర భాగాన ఉన్నారన్నారు. నిత్యం కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్యపరిచి పోరాటాలు నిర్వహించడంలో వారు ముందు బాగానే ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు. వారి స్ఫూర్తితో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీటీ రణధీవే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యపోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బుచ్చిబాబు, వినోదు, జె వెంకటేశ్వర్లు, గోపి, దేవేందర్ ,నరసింహ, తోకల శ్రీను, జబ్బర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ వి గ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు మచ్చ నరసయ్య అన్నారు. మండల డిప్యూటీతహసిల్దార్ దుకు ప్రత్యేకమైన వినతి పత్రాన్ని అందజేశారు. సూర్యాపేట రహదారి వెడల్పులో భాగంగా రోడ్డు భవనాల శాఖ అధికారులు అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి నేటికి మూడేండ్లు దాటినా ఏర్పాటు చేయలేదన్నారు . ఈ విగ్రహాన్ని తహసీల్దార్ కార్యాలయాలో ఒక పక్కకు వేశారని వెంటనే అధికారులు స్పందించి నిర్మాణం వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

పెన్‌పహాడ్: మండలంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రెండు పరీక్ష సెంటర్లలోని అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించి, పరీక్ష జరుగుతున్న తీరును పరీక్షా కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించారు. సెంటర్ల చీఫ్ సూపర్డెంట్లకు, డిపార్ట్మెంట్ అధికారులకు తగు సూచనలు చేశారు. అంతకుముందు తహసిల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్ పహాడ్



ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో వరి కోతలు ప్రారంభమై పది రోజులైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఒకపక్క ఉరుములు మెరుపులతో వడగండ్ల వానలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తక్షణమే ప్రభుత్వ స్పందించి వెంటనే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర అందించి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలంగాణ కంటి వెలుగు దేశానికి వెలుగు

- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కంటి వెలుగు దేశానికి వెలుగు అని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ అన్నారు. గురువారం స్థానిక 36 వ వార్డులో కంటివెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సర్కారు వైద్యం వద్దు బిడ్డో .. అనే రోజులు పోయి సర్కారు వైద్యం మాత్రమే కావాలి అనే రోజులు తెలంగాణలో వచ్చాయని ఆమె పేర్కొన్నారు.వైద్య రంగంలో కేసీఆర్ తీసుకువచ్చిన మార్పుల వల్లే ఇది సాధ్యపడిందని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 22 లక్షల మందికి పరీక్షలు చేయించే దిశగా కంటి వెలుగు కార్యక్రమం లక్ష్యం గా ముందుకు సాగుతుందని తెలిపారు.కంటి వెలుగుతో పేదల జీవితాల్లో నూతన వెలుగులు విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు.మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్,మెప్మ పిడి రమేష్ నాయక్,కృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- తహసిల్దార్ రాంప్రసాద్

నవతెలంగాణ -తుంగతుర్తి



రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తహసీల్దార్ రాంప్రసాద్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ముస్లిం మత పెద్దల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే నూతన వస్త్రాలతో పాటు ఇఫ్తార్ విందు కార్యక్రమాలపై ముస్లిం మత పెద్దలతో చర్చించారు. శాలిగౌరారం, అడ్డగూడూరు,మోత్కూరు, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం,తుంగతుర్తి, మద్దిరాల,నూతన కల్లు. మండలాల ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 1500 జతల నూతన వస్త్రాలు మంజూరు అయ్యాయని తెలిపారు. అయితే వీటిని మండలాల వారీగా నూతన వస్త్రాల పంపిణీ తో పాటు ఇఫ్తార్ విందుకు అయ్యే డబ్బును త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమూద్ అలీ, మత గురువు అబ్దుల్ ఆహద్, ఎండి మజీద్,ఎస్కే సైదా,బాబా షర్ఫుద్దీన్ తో పాటు వివిధ మండలాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హిందీ పేపర్ లీకేజ్ విషయంలో ప్రధాన నిందితుడిగా వ్యవహరించిన బండి సంజయ్ దిష్టిబొమ్మని పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్‌లో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నాలు చేసే క్రమంలో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఇలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చేయించడం సిగ్గుమాలిన పని అన్నారు. నిన్న జరిగిన పదవ తరగతి పరీక్ష పేపర్ లీక్ సంఘటనలో ఎవరైనా విద్యార్థులు మానసిక ధైర్యం కోల్పోయి ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే చూస్తూ ఊరుకోమని, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆఫీసుల్ని బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ముట్టడించి ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంశీ, పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి అఖిల్, విద్యార్థి నాయకులు అఖిల్, ఆసిఫ్, వంశీ, తరుణ్, నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఇంటి వెలుగుకు శ్రీకారమే కంటివెలుగు

- ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



సామాన్యుడి ఇంటి వెలుగుకు శ్రీకారమే కంటి వెలుగు అని ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి అన్నారు. గురువారం మండల పరిదిలోని కాపుగల్లు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ, పీఏసీఎస్ చైర్మెన్ నంబూరి సూర్యం, డాక్టర్ ధర్మ తేజ, కంటివెలుగు డాక్టర్ వాణీ శివప్రియ, పంచాయతీ కార్యదర్శి వెంకట నారాయణ, మాజీ ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కొండా సైదులు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిల్లా బోసుబాబు, గ్రామశాఖ అధ్యక్షులు భాలెబోయిన పాపారావు, ఓర్సు గోపి, అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అన్ని వర్గాలకూ సంక్షేమం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు బీఆర్ఎస్ హయంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ఉపయోగ పడేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఝాన్సీ, అప్తాలమిస్ట్ రాకేష్, పంచాయతి కార్యదర్శి విజయ్, అంగన్‌వాడీ లీలమ్మ వీఓఏలు మధు, శ్రీను, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సోమయ్య, జడ వీరయ్య, కత్తి ఉపేందర్, పంచాయతి సిబ్బంది గుగ్గిళ్ళ ఏడుకొండలు, ఎన్ కిరణ్, వార్డు సభ్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జెడ్పీటీసీ మామిడి అనిత భర్త మామిడి అంజన్న జన్మదిన వేడుకలను గురువారం మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వచ్చిన జెడ్పీటీసీ మామిడి అనితకు బుకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిట్టు నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు జడ వీరయ్య, గుగ్గిళ్ళ సోమయ్య, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు



చివ్వేంల : గురువారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి..మండలంలోని చివ్వేంల పరీక్ష కేంద్రాన్ని డి ఎస్పీ నాగభూషణం , సి పి ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రంగారావు, ఎంపీవో గోపి, పంచాయతీ కార్యదర్శి రజిని సందర్శించిచారు. తిరుమలగిరి పాఠశాలను సీఐ సోమ్ నారాయణ్ సింగ్ సందర్శించి ఏర్పాటు పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు రాసేందుకు చివ్వేంల 280, తిరుమలగిరి 129 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. రెండు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యారు. . పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల ద్వారాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.



లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణంలో పాల్గొన్న కుంభం

నవతెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో జరుగుతున్న ఒలేశ్వర లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహత్సవానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, వార్డు మెంబర్లు వెలిషల కృష్ణ, శ్రీరాం బాలకృష్ణ, మమిడల శ్రీను, పిట్టల వెంకటేష్, ఐఎన్‌టీయూసీ భువనగిరి మండలం అధ్యక్షులు బాలేపల్లి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశల మురళి, గోగు శ్రీహరి, ముద్రబాయిన వెంకటేష్, ఎదునోరి చంద్రయ్య, గంగదరీ మల్లేశ్ పాల్గొన్నారు.

జవాన్ ఉప్పల వినయ్ భాను రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల వాసి ఆర్మీ జవాన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భాను రెడ్డి విగ్రహం మండలంలోని చౌరస్తా వద్ద ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలను ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్ మండల అధ్యక్షులు పోలగౌని వెంకటేశ్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మెన్ బాలనర్సింహ, వైస్ చైర్మెన్ కొండల్ రెడ్డి , సోలీపేట సర్పంచ్ నవీన్ గౌడ్, మండల జనరల్ సెక్రెటరీ లక్ష్మారెడ్డి, చంద్రర్, ఉపేంధర్ ,శాంతచారి ,వారి యొక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలో భాగస్వామ్యమైన బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పేపర్ లీకేజీ వ్యవహారంలో భాగస్వామ్యం వహించినట్టు పోలీసు విచారణ(ఎఫ్ఐఆర్)లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని ఎ1గా పేర్కొన్నందున కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ డిమాండ్‌చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కష్టపడి కుటుంబాలకు దూరంగా ఉండి ఉన్నత ఉద్యోగాలు చేయాలని అనేక మంది నిరుద్యోగులు డబ్బులు చెల్లించి శిక్షణ కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకున్నారని తెలిపారు. ఉద్యోగం కోసం పరీక్ష రాసిన తర్వాత పేపర్ లీకేజీ వ్యవహారం బయటకు రావడం వెనుక బీజేపీ హస్తం ఉందన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పదో తరగతి పేపర్ లీకేజీ చేయడం బీజేపీ నాయకుల కుట్ర అన్నారు. ప్రతిరోజూ నీతులు వల్లించే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూత్రధారిగా ఉండడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాల మీద దెబ్బకొట్టడం దారుణమన్నారు. బండి సంజయ్ ఎంపీ సభ్యత్వాన్ని కూడా రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. బీజేపీ కావాలని నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. పేపర్ లీకేజీకి పాల్పడిన బండి సంజయ్‌ని, అందులో పాల్గొన్న వారిని వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాస్‌చారి, గడ్డం వెంకటేశ్, నాయకులు రాగీరు కృష్ణయ్య, బొడ్డు అంజిరెడ్డి, పల్లె మధుకృష్ణ, ఉప్పలపల్లి బాలకృష్ణ, పల్లె శివ, చీకూరి ఈదయ్య, మొగుదాల రాములు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

• జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కెవి.భూపాల్ రెడ్డి తెలిపారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ బిసి, దళిత సంఘాల ప్రతినిధులతో మహాత్మా జ్యోతిబా పూలే 197 జయంతి వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.వివిధ సంఘాల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు తెలియచేస్తూ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ సంఘాల ప్రతినిధులను వేడుకలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలేజీల విద్యార్థులకు మహనీయుల చరిత్ర తెలిసేలా వారిని వేడుకలలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. బీసీ సంక్షేమ భవనం కోసం స్థలం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జీ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంఘాల ప్రతినిధుల సమన్వయ సహకారంతో భువనగిరి పట్టణంలో జగదేవపూర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్ గిరిధర్, వివిధ సంఘాల ప్రతినిధులు బంటు రామచంద్రయ్య, కొత్త నర్సింహ్మా ఎ లక్ష్మీనారాయణ గౌడ్, ఏశాల



అశోక్, కడారి వెంకటేశ్, రావుల రాజు, తంగళ్ల రవికుమార్, జె.ప్రవీణ్, మాటూరి అశోక్, ఎ.వెంకటేశ్ గౌడ్, భాస్కర్ నాయక్, రమేశ్ గౌడ్, జి.వసంత, కొత్త బాలరాజు, ఎ వెంకటరత్నం, జగన్మోహన్ లు పాల్గొన్నారు.

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు



• మండల వ్యాప్తంగా 16 సెంటర్లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు

• రైతులకు ఇబ్బందులు లేకుండా సెంటర్ల ఏర్పాటు

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు చేయడానికి చౌటుప్పల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో, చౌటుప్పల్ మున్సిపాలిటీ తో సహా 16 కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రం స్థలాన్ని పరిశీలించారు. చౌటుప్పల్, ఎస్ లింగోటం గ్రామాలలో సింగిల్ విండో నిధులతో నిర్మిస్తున్న గోదాం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి 16 సెంటర్లలో ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గత ఏడాది ఈ సీజన్లో 1.70 లక్షల క్వింటాల్లో ధాన్యం కొనుగోలు చేసినట్లు, ఈ సంవత్సరం రెండు లక్షల క్వింటాళ్ల వరకు ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు ప్రవేట్ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ క్వింటాలు ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్ క్వింటాలు ధాన్యానికి రూ.2040 ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థులను ప్రోత్సహించడంలో పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ ముందు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

:విద్యార్థులను ప్రోత్సహించడంలో పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ ముందుంటుందని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సౌండ్ సిస్టంను ఆ సంస్థ ప్రతినిధి శిల్పా పులి సహకారంతో బహూకరించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సూరేపల్లి నారాయణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సూరజ్ పబ్బతి కి, దాత శిల్పా పులి కి, అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, శ్యామసుందరి, యోగేశ్వరరావు, నవీన్ కుమార్, ఖాజా అలీ, మురళి, కవిత, మేరీ, వేణు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన దైద రవీందర్

రామన్నపేట:రామన్నపేట మండలం నిధాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బెల్లం చంద్రయ్య ఇటీవల మృతి చెందడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిర్యాల మల్లేష్, కేతపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్,నిదాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు చల్ల భిక్షం, కార్యదర్శి వర్కల రవీందర్, కాంగ్రెస్ నాయకులు వర్కల ఎల్లయ్య, బెల్లం మల్లయ్య, సంకు లింగయ్య, బెల్లం ఆగయ్య పాల్గొన్నారు.



రామన్నపేట ప్రజలు మిషన్ భగీరథ నీరు తాగే మోక్షం లేదా..!

• రామన్నపేట ఎంపీటీసీ-1 గొరిగే నరసింహ

• క్రీడా ప్రాంగణాలు బోర్డుకే పరిమితమా...!

• సూరారం ఎంపీటీసీ దోమల సతీష్

• పావలా వడ్డీ రుణం తీసుకున్న వారికే వర్తిస్తుంది.

• స్థానిక ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి.

• అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి జెడ్పీటీసీ పున్న లక్ష్మి

• మండల సర్వసభ్య సమావేశానికి సగానికి పైగా ప్రజాప్రతినిధులు డుమ్మా..

నవతెలంగాణ- రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా మంచినీరు మా రామన్నపేట ప్రజలకు తాగే మోక్షం లేదా అని రామన్నపేట ఎంపీటీసీ-1 గొరిగే నరసింహ మండల సర్వసభ్య సమావేశంలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ సమావేశం మందిరంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు పలు సమస్యలపై సభలో ప్రస్తావించారు. అధికారులు తమ శాఖకు సంబంధించిన అడిగిన ప్రతి ప్రశ్నను నమోదు చేసుకొని, రాబోయే సర్వసభ్య సమావేశంలో పరిష్కరించిన వివరాలను తెలియజేయాలని సూరారం ఎంపీటీసీ దోమల సతీష్ తెలిపారు. క్రీడా ప్రాంగణాలను బోర్డుకి పరిమితం చేస్తున్నారని, ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని జనంపల్లి ఎంపీటీసీ వేమవరం సుదీర్ బాబు, సూరవరం ఎంపీటీసీ దోమల సతీష్ సభ దృష్టికి తీసుకొచ్చారు. కొన్నిచోట్ల స్థలము లేకున్న క్రీడా ప్రాంగణాలంటూ బోర్డు పెట్టారని వారన్నారు. ప్రస్తుతం బోర్డులు మాత్రమే పెట్టామని, సర్నేనిగూడెం, శోభనాభపురం గ్రామాలలో క్రీడా ప్రాంగణాలలో క్రీడలకు వీలుగా అభివృద్ధి చేశామని అధికారులు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు సభకు ఎప్పుడు రావడంలేదని, కొన్ని శాఖల అధికారులు తమ అసిస్టెంట్లను పంపుతున్నారని బాధ్యతగా తీసుకోవడంలేదని వారన్నారు. అలాంటి వారిపై సభ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రామన్నపేట పట్టణంలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని, త్రాగునీరు కొనుగోలు చేసుకుని తాగాల్సిన పరిస్థితి నెలకొందని ఎంపీటీసీ నరసింహ తన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ తీసుకొని మిషన్ భగీరథ నీరు ఇంటింటికి అందించాలని కోరారు. ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని గ్రామాలలో ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇయ్యాలని వారు సూచించారు. సమ భావన సంఘాలలో అప్పులు తీసుకున్న సభ్యులకే ప్రభుత్వం ఇచ్చిన పావలా వడ్డీకి సంబంధించిన నిధులు వర్తిస్తాయని ఈ విషయము సహబాన సంఘాల మహిళలకు విడమర్చి చెప్పాలని వారి అధికారులకు సూచించారు. సర్వసభ్య సమావేశానికి ఆరుగురు ఎంపిటిసిలు, ఏడుగురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. ఇందులో సగం మంది సమావేశం ప్రారంభమైన గంటకు పైగా ఆలస్యంగా సభకు రావడం విశేషం. సర్వసభ్య సమావేశంపై కొందరు ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపినట్లుగా కనిపించడం లేదని పలువురు చర్చించుకోవడం కొసమెరుపు. ఈ సమావేశంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, పిఆర్ఏఈ గాలయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్ రెడ్డి, ట్రాన్స్‌కో ఈ నరసింహ, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంపీటీసీలు గోగు పద్మ, గాదె పారిజాత, సర్పంచులు అంతటి పద్మ, గుత్తా నరసింహారెడ్డి, కోళ్ల స్వామి, బందల యాదయ్య, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, సోమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షునిగా నర్సింహాగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహాగౌడ్‌ను కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షునిగా నియమిస్తూ గురువారం డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహాగౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. కార్యకర్తలకు నిరంతరం అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి, మాజీ ఎఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, రాజీవ్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎస్ఆర్ నిధులను అన్ని గ్రామాలకూ కేటాయిస్తున్నాం

• దివిస్ జియం పెండ్యాల సుధాకర్

• దివిస్ పరిశ్రమను సందర్శించిన సర్పంచులు

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామాల సర్పంచి లు గురువారం దివిస్ పరిశ్రమను సందర్శించారు. పరిశ్రమలోని ఈటిపి ప్లాంట్,కంపనీ పరిసరాలను పరిశీలించారు.భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మండలంలోని గ్రామాలను వదిలి పక్క మండలాల గ్రామాలకు సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల కొంత మంది సర్పంచ్ లు ఆవేదన వ్యక్తంచేశారు.అన్ని గ్రామాలకు నిధులు ఇవ్వాలని జియం పెండ్యాల సుధాకర్ కోరారు. సర్పంచ్ ల సూచనలపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మునుగాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ లోపల నిర్వహణ ఆధునిక పరికరాలతో చేస్తున్నారని తెలిపారు.మండలంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని అన్నారు. ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్వహణ బాగుందని మెచ్చుకున్నారు.పరిశ్రమ జియం పెండ్యాల సుధాకర్ మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యతగా భావించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.పరిశ్రమలో వ్యర్థ రసాయనాలు శుద్ధి చేయడానికి ఆధునిక టెక్నాలజీతో ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్వహణ చేస్తున్నామని తెలిపారు.పరిశ్రమలో భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధులను, విద్యార్థు లను దశల వారిగా పరిశ్రమకు ఆహ్వానించి,పరిశ్రమ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరియు రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈటిపి ఏజీయం రాఘవేంద్ర రావు, సేఫ్టీ మేనేజర్ మహేష్, హెచ్ ఆర్ సూపర్వైజర్ శివప్రసాద్,కిషోర్, సర్పంచ్ లు బాతరాజు సత్యం, కొర్పురి సైదులు, చౌట వేణు, రిక్కల ఇందిర సత్తిరెడ్డి,కొలను శ్రీనివాస్ రెడ్డి, కాయితి రమేష్,చిరిక రాణి రంగారెడ్డి, మిర్యాల పారిజాత గోపాల్, ముద్దం సావిత్రి సత్తయ్య, పెద్దిటి హేమలత చంద్రారెడ్డి, వాకిటి భూలక్ష్మిభూపాల్ రెడ్డి, ఆవుల రేణుక, నారెడ్డీ అండాలు, గుర్రం కొండయ్య, బక్క స్వప్న శ్రీనాథ్, చిన్నం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పారుపల్లిలో బలగం సినిమా ప్రదర్శన ప్రదర్శన

నవతెలంగాణ- రాజాపేట



మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం రాత్రి తెలంగాణ యువసేన ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ సినిమా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని సంప్రదాయాలు, పద్ధతులు మాండలిక భాష, యాస ను కళ్ళకు కట్టినట్టు ఈ సినిమా చూపించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ పాదయాత్రను విజయవంతం చేయండి

• మునుగోడు ఇన్‌చార్జి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ,లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 18 నుంచి నియోజకవర్గంలో చేపట్టనున్న పాదయాత్ర విజయవంతం చేయాలని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి నెల్లికంటి సత్యం కోరారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నదుల అనుసంధానం పేరుతో మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు రాకుండా అడ్డుపడుతుందన్నారు. దేశ ప్రజలకు చెందాల్సిన సహజ వనరులైన గ్యాస్ పెట్రోలియం డీజిల్ వంటివి ఆదాని చేతిలో పెడుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని దివాళికించేందుకు మోటార్లకు మీటర్లు పెట్టి రాష్ట్రాల హక్కులను హరిస్తుందన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచనగోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాస్,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,నాయకులు చిలువేరు అంజయ్య,పొట్ట శంకరయ్య,కలకొండ సంజీవ,మంచాల జంగయ్య,పల్లె మల్లారెడ్డి, కందుల లింగమ్మ,వీరమల్ల యాదయ్య,పొట్ట సత్యం,కురుమిద్ద కళమ్మ,దుబ్బాక సంజీవ, కొప్పు సుధాకర్,మంచాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

బార్‌సోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం



ఆలేరుటౌన్: మండల కేంద్రంలో గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవీందర్ రెడ్డికి జిల్లా కోర్టు ప్రెసిడెంట్ నాగారం అంజయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపీ శ్రీనివాస్ రెడ్డి, కు కుకదువు సోమయ్య, వైస్ ప్రెసిడెంట్,జూకంటి రవీందర్,గొట్టిపాముల బాబురావు, రవికుమార్, మల్లేష్, విద్యాసాగర్ రావు, పల్లె బాలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.

ప్రశాంతంగా పది ఇంగ్లీష్ పరీక్ష...

• హాజరైన విద్యార్థులు 89 44..

• హాజరుకాని విద్యార్థులు 17...

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 2023లో భాగంగా గురువారం ఆంగ్లము పరీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 89 61 విద్యార్థులకు గాను 89 44 విద్యార్థులు హాజరయ్యారు. 17 మంది గైర్హాజరయ్యారు. ప్రయివేటు వన్స్ ఫెయిర్ విద్యార్థులు ఆరుగురికి గాను ముగ్గురు హాజరయ్యారు. భువనగిరి లోని రెండు పరీక్ష కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తనిఖీ చేశారు. జిల్లా స్థాయి పరిశీలకులు సిహెచ్ రమణ కుమార్ భువనగిరిలో రెండు పరీక్ష కేంద్రాలను ,ఆలేరులో రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. భువనగిరి డీఈవో వలిగొండలోని రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఆలేరు మోటకొండూరు, ఆత్మకూరులోని నాలుగు పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేయగా, 23 పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారులు , తహసీల్దారులు మండల అభివృద్ధి అధికారులు తనిఖీ చేశారు. మూడవరోజు ఆంగ్లం పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నారాయణరెడ్డి తెలిపారు.

సత్తమ్మకు నివాళులర్పించిన మాజీ మండలి చైర్మెన్ స్వామి గౌడ్



నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ తల్లి బూడిద సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు, మండలంలోని పారుపల్లి గ్రామంలోని బిక్షమయ్యగౌడ్ నివాసంలో బూడిద సత్తమ్మ చిత్రపటానికి శాసనమండలి మాజీ చైర్మన్ కనుకమామిడి స్వామిగౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. బిక్షమయ్య గౌడ్, రాములు గౌడ్, బిక్షమయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ఆయన తెలియజేశారు.

కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల నియామకం

- బ్లాక్ అధ్యక్షుడిగా ఆకుల ఇంద్ర సేన రెడ్డి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్





తెలంగాణ కాంగ్రెస్ కమిటీల నియామకం పూర్తవుతుంది. ఇందులో భాగంగా చౌటుప్పల్ బ్లాక్,మండల, మున్సిపల్ కమిటీల అధ్యక్షులను జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ రెడ్డి నియామకం చేశారు.చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారానికి చెందిన ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షులు గా పంతంగి గ్రామానికి చెందిన బోయ దేవేందర్,చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడిగా తాళ్ళసింగారం కు చెందిన సుర్వి నర్సింహ లను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఇంచార్జీ చలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురేసేలా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళతామని తెలిపారు.మండలంలో కాంగ్రెస్ కంచు కోటగా ఉందని దేవేందర్ అన్నారు. మున్సిపల్ లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని సుర్వి నర్సింహ తెలిపారు.నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షునిగా ఏపూరి సతీష్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఏపూరి సతీష్ నియామకమయ్యారు.ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చలమల కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం సతీష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియామకానికి కృషి చేసిన ఏఐసీసీ,టిపిసిసి పెద్దలకు,డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మునుగోడు ఇంచార్జి చలమల కృష్ణారెడ్డికి, పాల్వాయి స్రవంతికి,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు రాసమల యాదయ్య, అక్బర్ అలీ,రతిపల్లి యాదయ్య,చిలుకూరి అంజయ్య,చిలివేరు నరసింహ,జక్కిడి చంద్రారెడ్డి,మినుగు గోపాల్,కరెంటోత్ రమేష్ నాయక్,జక్కలి శ్రీశైలం యాదవ్,చెక్క నరసింహ,మైలారం రాములు,చిలివేరు కృష్ణ ,చిలివేరు రమేష్,రాచకొండ రమేష్ బాబు,బైకని యాదవ్ తదితరులు ఉన్నారు.



ఎస్ఐ ఎండి.ఇద్రిస్ అలీజన్మదిన వేడుకలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో గురువారం పట్టణ ఎస్సై ఎండి ఇద్రిస్ అలీ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు ఎలుగల కుమారస్వామి పటేల్, హనుమకొండ ఉపేంద్ర చారి, ఆరే భాను ప్రసాద్, గుండు మహేందర్, ముల్లకల రవి కుమార్, కుల సిద్దులు, సాయిరాం టిఆర్ఎస్ నాయకులు పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల కేంద్రంలోని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐ ఇద్రిస్ అలీ జన్మదిన వేడుకలను మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు జంగా పరశరాములు, తోడేటి నరేందర్, గుర్రాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని మండల ఎస్ ఐ ఇద్రిస్ అలీ జన్మదిన వేడుకలను ఎన్ఎస్‌యుఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకర విక్రం, మైనార్టీ జిల్లా సెక్రెటరీ మక్బుద్ ,నాగరాజు, కోటగిరి నరేష్, శ్రీకాంత్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ఏర్పాటు కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ రెండ దశ శిక్షణ కార్యక్రమంలో హాజరైన ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివో ఏలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు ఆరోగ్యవతమైన గ్రామాల ఏర్పాటుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆమె అన్నారు. శిక్షణ కార్యక్రమంలోమాస్టర్ ట్రైనర్లు మజీద్, రాజశేఖర్ లుబహిరంగమలవిసర్జన,మరుగుదొడ్లను సద్వినియోగం,ఇంకుడుగుంతలన, ప్లాస్టిక్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం క్షేత్ర పరిశీలన కోసం మండలంలోని రాఘవపురం గ్రామాని సందర్శించి, ఇంటింటి సర్వే నిర్వహించారు. రాఘపురం ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో స్టీల్ బ్యాంక్ ప్రారంభించారు. ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనం చేయకుండా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, సర్పంచ్ దొండ కమలమ్మ ఎంపీఓ పద్మావతి, మజీద్, ఏపీవో రమేష్, ఏపీఎం ఫకీరయ్య, గోపాల్ రెడ్డి,ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-చండూర్

మండలంలోని ఉడతలపల్లి , కోటయ్య గూడెం, కస్తాల గ్రామాల పరిధిలో అకాల వర్షానికి ప్రభావితమైన వరి పంటలను మునుగోడు వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు గురువారం క్షేత్ర సందర్శన చేశారు. రైతులతో మాట్లాడుతూ పంట నష్టం నిబంధనల మేరకు ఉన్న రైతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా పూర్తి సమాచారం సేకరించి పైఅధికారులకు నివేదిక పంపిస్తామని రైతులు అధైర్యపడవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలేఖ, అనూష, నిఖిల్ కుమార్, ఉతలపల్లి గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కావలి ప్రసాద్, శివకుమార్, శ్రీను, బొంతరబోయిన శంకరయ్య రైతులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే భవనం కోసం స్థలం కేటాయించాలని వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లా కేంద్రంలో 'మహాత్మా జ్యోతిరావు పూలే భవనం నిర్మాణం చేయుటకు పట్టణంలో ఖాళీ స్థలం కేటాయించాలని బీసీ సంఘాలు,కుల సంఘాల నాయకులు గురువారం జిల్లా ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బీసీ కులాల కొరకు బీసీ భవనం (మహాత్మా జ్యోతిరావు పూలే భవనం) నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. 'మహాత్మా జ్యోతిరావు పూలే భవనం" నిర్మాణం కోసం సుమారు 2000 చదరపు గజాల ఖాళీ స్థలం కేటాయించాలని వినతి పత్రం లో కోరారు. జిల్లా ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సమక్షంలో మహాత్మా జ్యోతిరావు పూలే భవనం నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయుటకు కృషి చేస్తానన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంఘాల నాయకులు అతికం లక్ష్మీనారాయణ, తంగెళ్ళపల్లి రవికుమార్, కాదూరి అచ్చయ్య, ఏశాల అశోక్, మాటూరి అశోక్, కొత్త నర్సింహ స్వామి, రావుల రాజు, కొడారి వెంకటేష్ యాదవ్, ఎరుకల వెంకటేష్ గౌడ్, జూకంటి ప్రవీణ్ కుమార్, వసంత, కొత్త బాలరాజు, ఉడుతల రమేష్ గౌడ్, పచ్చల జగన్, అశోక్ చారి,బొజ్జ సాంబేష్ లు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మెన్‌ను కలిసిన యాదాద్రి జిల్లా పాలకవర్గం

నవతెలంగాణ - భువనగిరి



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మెన్ అజయ్ మిశ్రా , రాష్ట్ర సీఈవో కే. మదన్ మోహన్ రావు, ఏ.ఒకోటిరెడ్డిలను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా అజయ్ మిశ్ర మాట్లాడుతూ జిల్లాలో సేవా కార్యక్రమాలను విస్తరిం చాలన్నారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని పెంపొందిం చాలన్నారు. జూనియర్ రెడ్ క్రాస్ ,యూత్ రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని పెంచి, మండల కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. నూతన కమిటీ ప్రతినిధులకు సీఈవో మధురమోహన్రావు, ఏవో కోటిరెడ్డి రెడ్ క్రాస్ కార్యక్రమాల నిర్వహణ రెడ్ క్రాస్ యొక్క కార్యక్రమాలు, లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర ఎంసీ మెంబర్ రావుల మహేందర్ రెడ్డి, జిల్లా ఎంసీ మెంబర్లు,శేక్.హమీద్ పాశ, జంపాల అంజయ్య, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఎన్. చారి పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు విస్తృత తనిఖీలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పదవ తరగతి పేపర్ లీకేజీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, బండి సంజయ్ అరెస్టు కావడంతో అధికారులు పదోగతి పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీలు చేపట్టారు. గురువారం మండల కేంద్రంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఆర్ పి ఆర్ పి రెసిడెన్షియల్, జె యం జె పాఠశాలలలో గేటు బయటనే ఇన్విజిలేటర్స్ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను విస్తృత తనిఖీలు చేశారు. పరీక్షల మధ్యలో స్పెషల్ స్క్వాడ్ బృందం సైతం విద్యార్థులను తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పరీక్షల తనిఖీ బృందం, పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పదో తరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీతో లక్షల మంది విద్యార్థుల జీవితాలతో బీజేపీ నాయకులు చెలగాటం ఆడుతుందని ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి చేస్తున్న కేసీఆర్‌ను చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు కుట్ర పండుతున్నారన్నారు. బిజెపి కార్యకర్తల ద్వారానే పేపర్ లీకేజ్ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి బీజేపీ అనేక కుట్రలకు పాల్పడుతుందని తెలిపారు. బీఆర్ఎస్‌తో పోటీ పడలేక బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తుందని చెప్పారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేపట్టిన ఆందోళన గురువారం 22వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

శ్రీనివాసపురంలో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఇటీవల విడుదలైన బలగం సినిమాను మండలంలోని శ్రీనివాసపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రాత్రి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నచిన్న తప్పుల వల్ల కుటుంబాలు విడిపోయి సంబంధాలు దూరమవుతున్నామని తెలిపారు. అందుకు బలగం సినిమా చూసినట్లయితే కనువిప్పు కలిగిస్తుందన్నారు. మానవ సంబంధాలు కలిగిన సినిమా చూస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కంటతడి పెట్టుకున్నారు.

చందుపట్లలో కంటి వెలుగు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో గురువారం భువనగిరి జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాంచన, గాయత్రి, సురేష్, సుగుణ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని గంజ్‌మెయిన్ రోడ్డులో వాసవి క్లబ్‌ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచం శివయ్య ,కాచం ప్రకాష్ గార్ల సహకారముతో చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తాటిపల్లి రవీందర్ కార్యదర్శి, సుగ్గుల చంద్రశేఖర్, జోన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, ప్రోగ్రాం చైర్మన్ పులిగిల్ల సత్యనారాయణ సభ్యులు, పోకల సోమన్న, బల్లి సోమ శేఖర్, ముక్కా శ్రీనివాస్, సోమ బనారస్, దాతలు కాచం శివయ్య కాచం రమేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలోని స్థానిక 18వ వార్డులో సీసీ రోడ్డు పనులను గురువారం చైర్మన్ ఎన బోయిన ఆంజనేయులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పూలే విగ్రహాల సాధన దీక్షను జయప్రదం చేద్దాం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిర పార్కు వద్ద 'పూలే విగ్రహాల సాధన దీక్ష చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది సంవత్సరాల నుండి పూలే విగ్రహం ఏర్పాటు చేస్తామని, పూలే జయంతి ఉత్సవాలను ఆ విగ్రహం దగ్గరే ఘనంగా నిర్వహించుకుందామని మోసం చేసుకుంటూ ప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు.ఈ దీక్షలకు అన్ని అఖిల పక్ష పార్టీలు,సామాజిక ఉద్యమకారులు, సామాజిక వేత్తలు హాజరవుతారని తెలిపారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తులకు రైల్వే స్టేషన్ ఆవరణలో స్థానిక వస్త్ర వ్యాపారి పసుపునూరి వీరేశం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల సంపత్, మైదం భాస్కర్, వంపరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బైక్ జాతను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికై, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఈ నెల 16వ తేదీ నుండి డిండి మండల కేంద్రం నుండి ఇంటింటికి సీపీఐ నినాదంతో ప్రారంభమయ్యే బైకు జాతాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పల్ల పర్వత రెడ్డి భవనంలో జరిగిన సిపిఐ నియోజకవర్గ విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు పరచని బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఐదు లక్షల ఇవ్వాలని, రైతులకు ఒక లక్ష రుణమాఫీ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోని పోడు భూముల సాగుతారులకు తక్షణమే సాగు పట్టాలు ఇవ్వాలని, ఇచ్చిన హామీలు అమలు కొరకు సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి మోటార్ సైకిల్ జాత ప్రారంభించి మే 5వ తేదీన ముగుస్తుందని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, కేశవరెడ్డి, కనకాచారి, వెంకటయ్య ,పాండురంగారెడ్డి, వెంకటయ్య, జయరాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎండీ.మైనోద్దీన్, నూనె రామస్వామి, వల్లమల్ల ఆంజనేయులు, నూనె వెంకటేశ్వర్లు, జూలూరు వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

త్వరలో నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు పిఎసిఎస్ చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం అభివృద్ధి, దాన్యం కొనుగోలు పలు అంశాలపై గురువారం డైరెక్టర్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించినట్టు పేర్కొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని, పిల్లలు సమతుల ఆహారం తీసుకోకపోవడంతో చిన్న వయస్సులోనే అనారోగ్య బారిన పడుతున్నారని గుడిపల్లి సర్పంచు శీలం శేఖర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు జే.రజిత, తారకమ్మ అన్నారు. పోషణ్ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని గుడిపల్లి,వద్దిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వైద్యాధికారులు ప్రియాంక, యుగేంధర్లతో కలిసి చిరుధాన్యాల ఆవశ్యకత, రక్తహీనతపై కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలలో అధిక పోషక విలువలు ఉంటాయని,వాటిని తీసుకోవడం వల్ల చిన్నారులకు, కిశోర బాలికలకు,మహిళలకు రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.నర్సింహ్మా, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులోనే ఆస్పత్రి నిర్మించాలి

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వంద పడకల ఆసుపత్రిని మునుగోడు మండల కేంద్రంలోని నిర్మించాలని మునుగోడు మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ ప్రభుత్వ వైద్య విద్య సౌకర్యాలు లేక మునుగోడు మండలంలోని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రిని రద్దుచేసి మునుగోడు మండలానికి మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మండలం చందనపల్లికి చెందిన ఉప్పుల అజయ్‌గౌడ్ ఆక్సిడెంట్‌లో మరణించారు. గురువారం ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్ పిల్లి రామరాజుయాదవ్ పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పండగ లింగస్వామి, పాలడుగు వెంకన్న, జక్కల సుధాకర్, చెనగోని యాదగిరిగౌడ్, సంద నాగరాజు, కొల్లు శ్రీను, కొంపల్లి శివ, భూపాల్, నాగరాజు, నరేష్, నాగరాజు, మల్లయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న రామరాజు

నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నక్క రవి కూతుర్లు దీప్తి, దివ్య, కుమారుడు రిషి నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వధించారు. అదేవిధంగా నల్లగొండ మండలంలోని కంచన పెల్లి గ్రామానికి చెందిన నవీన్ చారి కూతురి పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేశం, బుచ్చాల నాగరాజు, సింగం రవి, నక్క కళ్యాణ్, నక్క భూపాల్, రాజు, నారబోయిన రమేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



14న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ ఈనెల14న వైభవోపేతంగా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి వేడుకలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీఎస్‌కు సమాధానంగా జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత గొర్రెల పంపకానికి మొత్తం 37,078 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. గుర్తించిన లబ్ధిదారుల ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాల సేకరణకు మండలాల వారిగా బృందాలు పనిచేస్తున్నాయన్నారు. ఇప్పటికే 4800 వేల మంది లబ్ధిదారులు కాంట్రిబ్యూషన్ చెల్లించినట్లు తెలిపారు. రైతు కాంట్రిబ్యూషన్ వర్చువల్ అకౌంటు ద్వారా రూ.43,750 కట్టవలసి ఉన్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, ఆర్డీవో జయ చంద్రారెడ్డి, పశు సంవర్ధకశాఖ జేడీ యాదగిరి, ఏడీ శ్రీనివాస్, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, డీఆర్‌డీఓ కాళిందిని, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

- ప్రభుత్వాన్ని అస్థిరపరిచేలా కుట్ర
- బొమ్మరబోయిన నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్


నల్లగొండ కలెక్టరేట్

విద్యార్థుల భవిష్యత్తును ఇబ్బందులకు గురి చేసే విధంగా పేపర్ లీకేజీలకు పాల్పడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మను టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచే విధంగా బీజేపీ కుట్రలు చేస్తుందని, తెలంగాణ పోలిసులు అప్రమత్తంగా ఉండి బీజేపీ కుట్రలను చేదించి అందుకు మూలకారణమైన బండి సంజయ్‌ని గుర్తించి అరెస్టు చేశారన్నారు. తక్షణమే సంఘటనపై ప్రధాని మోదీ, అమిత్ షా స్పందించి బండి సంజయ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, పార్లమెంటు సభ్యత్వాన్ని కేంద్ర పార్లమెంటరీ సచివాలయం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మోడీ హైదరాబాద్ పర్యటనలో తెలంగాణ ప్రజల, విద్యార్థులు, నిరుద్యోగుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు నోముల శంకర్ యాదవ్, పొడిచెడు అరవింద్, నోముల క్రాంతి కుమార్, గంట కిరణ్, నాగరాజు, కోటేశ్వరరావు, సతీష్, పవణ్, శంకర్, లింగస్వామి, వెంకన్న, అశోక్ కుమార్, శ్రీశైలం, ఆంజనేయులు, యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : పదవ తరగతి పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు వంటల చేతన్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు వంటేపాక కళ్యాణ్, అర్జగులమధు, సాయి, మని, గంగరాజు, శివ, మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.

'సరైన వైద్య సదుపాయాలు కల్పించాలి'

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి శంకరాచారి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో నేటికీ వైద్యులు, సరైన వైద్య సదుపాయాలు లేక మర్రిగూడ పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గండ నాగేంద్రబాబు, మర్రిగూడ మండల అధ్యక్షులు గిరి నరసింహ, ప్రధాన కార్యదర్శి పంతంగి యాదగిరి గౌడ్, గారా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

9, 11న ఆత్మీయ సమ్మేళనాలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో ఈ నెల 9న నేరేడుగుమ్ము, 11న చందంపేట మండలాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చందంపేట, నేరేడుగుమ్ము మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరేడు కొమ్ము మండల ఆత్మీయ సమ్మేళనం దేవరకొండ పట్టణంలోని వైష్ణ ఫంక్షన్ హాల్, చందంపేట మండల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని సాయి శివ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, జెడ్పీటీసీ కేతవత్ బాలు, బాణావతి హనుమాన్ నాయక్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్కమల్ల బాలయ్య, గోవిందు, వై .రాజ వర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వరక్షా పోషణ పక్షం ఉత్సావాలు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర చలకుర్తి క్యాంపు జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం అనుముల ప్రాజెక్టు శిశుసంక్షేమ శాఖ అధికారిని గంధం పద్మావతి పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్వరక్షా పోషణ పక్షం ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంగన్‌వాడీ టీచర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ చిరుధాన్యాల ఉపయోగాల గురించి వివరించారు. అనంతరం తిరుమలనాథ యోగా కేంద్రానికి చెందిన గురువు సతీష్ విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, సూపర్ వైజర్ గౌసియా బేగం, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, రమణ, పద్మ అంజమ్మ, శారద, యాదమ్మ, వరమ్మ, బుచ్చమ్మ, నీల, వరమ్మ మంగమ్మ, సుధ, పార్వతి, అనసూర్య, లక్ష్మి, వాణి, సరోజ, నవోదయ ఉపాధ్యాయులు శర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉద్యోగులకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, మారుపాకుల సురేష్‌గౌడ్, మహమ్మద్ రైస్, జయప్రకాష్ నారాయణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు సైదులు, ఆవిరి నేని గోపాల్‌రావు, చిత్రం ప్రదీప్, ఇలియాస్, బొడ్డుపల్లి కృష్ణ, లింగయ్య, దామోదర్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభించండి

నవతెలంగాణ-నకిరేకల్

.నకిరేకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డు వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులు యాసంగి పంట ధాన్యాన్ని తీసుకొచ్చి 15 రోజులు అవుతున్న కొనుగోలు ప్రారంభించకపోవడం దురదృష్టకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలన్నారు. వెనువెంటనే కాంటాలు వేసి ధాన్యాన్ని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులకు తాగునీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు ఎండీ.యూసుఫ్, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దేవిక, ధనమ్మ, తిరుపతమ్మ, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక సతీష్, నర్సింగ్ మహేష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, పశుపతి, నల్గొండ మహేష్, పందిరి సతీష్, భాస్కర్, రామ చంద్రయ్య పాల్గొన్నారు.